బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.ప్రభాకరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం ఎంపిడిఒగా విధులు నిర్వర్తించిన ప్రభాకరరావు బదిలీపై ఇక్కడకు వచ్చారు బాధ్యతలు స్వీకరించిన ఆయన ఎంపిపి రాయుడు సునీతను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపిపి సునీతతోపాటు కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాయుడు గంగాధర్, కడియాల శ్రీనివాస్, ఎ.మోహనకృష్ణ, ఆయా పంచాయితీ, సచివాలయ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

పోటీ పరీక్షలపై భయాన్ని వీడాలి

- పిడిఎఫ్ ఎంఎల్‌సిలు కెఎస్.లక్ష్మణరావు, ఐవి
- పోటీ పరీక్షలపైఉచిత అవగాహన సదస్సు
- ఎద్ద ఎత్తున హాజరైన అభ్యర్థులు

అవగాహన సదస్సుకు హాజరైన అభ్యర్థులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పోటీ పరీక్షలంటే భయాన్ని వీడాలని, కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని పిడిఎఫ్ ఎంఎల్‌సిలు కెఎస్ లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వరరావు(ఐవి) అన్నారు. సోమవారం కాకినాడ అంబేద్కర్ భవన్‌లో గ్రూప్స్, డివైఇఒ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు యుటిఎఫ్, జెవివి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు 'భారత సమాజం- ఆంధ్రుల చరిత్ర,-ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ' అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. అనేక అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అభ్యర్థుల కోసం మెటీరియల్ రూపొందించామని తెలిపారు. కష్టపడి చదవడం ద్వారా సునాయాసంగా విజయం సాధించొచ్చని తెలిపారు. అనంతరం లక్ష్మణరావు రూపొందించిన 'భారత సమాజం' అనే స్టడీ మెటీరియల్‌ను ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఆంధ్రుల చరిత్ర, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ అనే స్టడీ మెటీరియల్‌ను యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐవి మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లో గ్రూప్స్, డిఎస్‌సి, సచివాలయం ఉద్యోగార్థులకు పిడిఎఫ్ ఎంఎల్‌సిల అధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుం దన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని, అయితే ప్రస్తుతం ఇస్తున్న నోటిఫికేషన్‌లో కేవలం 6 వేల టీచర్ పోస్టులు మాత్రమే భర్తీ చేయడం చాలా దారుణమన్నారు. డిఎస్‌సి, గ్రూప్స్ నోటిఫికేషన్‌లలో పోస్టులు పెంచాలని శాసన మండలి సమావేశాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. అనంతరం అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ అవగాహన సదస్సులో యుటిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెవివి.నగేష్, టి.రవిచక్రవర్తి, జెవివి జిల్లా అధ్యక్షులు కెఎంఎంఆర్.ప్రసాద్, సిఐటియు నాయకులు పి.వీరబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.సూరిబాబు, డివైఎఫ్ఐ నాయకులు పి.డి ప్రసాద్, యుటిఎఫ్ సహాధ్యక్షులు వి.వి.రమణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.సూరిబాబు, ఎ.సీతారామరాజు, సిహెచ్.వి.రమణ, వరహాలు, సుమారు వెయ్యి మంది అభ్యర్థులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, జెసి ప్రవీణ్ ఆదిత్య

అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి - కాకినాడ

స్పందనకు వస్తున్న అర్జీలకు త్వరితగతిన సంతృప్తికర పరిష్కారం చూపాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరం లో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున అర్జీదారులు వచ్చి తమ తమ సమస్యలతో కూడిన అర్జీలను అధికారులకు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూ రు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 378 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్పందన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలన్నారు. అర్జీదారుల సమస్యలకు సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా పరిష్కార నివేదికలకు జతపరచాలని ఆదేశించారు. రీ ఓపెన్ అయ్యే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెసి సివి ప్రవీణ్ ఆదిత్య, జడ్‌పి సిఇఒ ఎ.శ్రీరామచంద్రమూర్తి, ఇన్‌ఛార్జ్ డిఆర్‌ఒ కె.శ్రీరమణి, బిసి కార్పొరేషన్ ఇడి అద్దంకి శ్రీనివాసరావు, డిఎల్‌డిఒ పి.నారాయణ మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథంతో సామాజిక వికాసం

ప్రజాశక్తి - పెద్దాపురం

సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ద్వారానే సామాజిక వికాసం సిద్ధిస్తుందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ చెలికాని స్టాలిన్ అన్నారు. పెద్దాపురం పట్టణంలో 9 రోజులుగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాతా శిక్షణా తరగతుల ముగింపు సభకు జెవివి నాయకులు బి.అనంతర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన పాల్గొని మాట్లాడారు. శాస్త్రీయ దృక్పథాన్ని ఊరూరా తీసుకువెళ్లడం ఎంతో అవసరమన్నారు. జె వివి మాజీ రాష్ట్ర కార్యదర్శి మురళీధర్ మాట్లాడుతూ ప్రజల్లో సైంటిఫిక్ టెంపర్మెంట్స్‌ను పెంపొందించడం కోసం ఈ కళా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. 6 వ తేదీన శ్రీకాకుళంలో ఈ కళాజాతా ప్రారంభమై అనంతపురం జిల్లాలో 18వ తేదీన ముగిస్తుందన్నారు. రోజుకు మూడు ప్రదర్శనలు చొప్పున గ్రామాలు, పట్టణాలు, కళాశాలల్లో ప్రజలను సైన్స్ పట్ల చైతన్యవంతులను చేసే కళారూపాలు ప్రదర్శిస్తారన్నారు. ఈ సందర్భంగా కళాకారులు నేర్చుకున్న కళారూపాలను ప్రదర్శించారు. ఈ కళా యాత్ర బస్సును జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ కన్వీనర్ కె ఎం ఎం ఆర్ ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేవివీ నాయకులు రవి వర్మ, బాలాజీ, జిల్లా కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ముగింపు సభలో మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు స్టాలిన్

పంచాయతీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వేతనాలు పెంచాలంటూ వలస పాకల పంచాయతీ కార్మికుల సోమవారం పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వేతనాలు పెంచాలని నినదించారు. ప్రస్తుతం ధరలన్నీ ఆకాశాన్నంటాయని, ఇలాంటి సమయంలో అరకొర వేతనాలతో కుటుంబ పోషణ కష్ట సాధ్యంగా మారుతుందని తెలిపారు. అనంతరం పంచాయతీ సెక్రటరీకి, డిపిఒ కార్యాలయంలో వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి టి.రాజా, మేడిశెట్టి వెంకటరమణ పంచాయతీ వర్కర్లు ఎ.వీరబాబు, ముసలయ్య, వి.శ్రీను, శివ, డి.అప్పలరాజు, అబ్బాయి, వరలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు

సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

పలు భవనాలకు ఎంఎల్ఎ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ములగపూడి, ఎస్.పైడిపాల, గిడ్డజం, రౌతులపూడి గ్రామాల్లో ఎంఎల్ఎ పర్వత శ్రీపూర్ణచంద్రప్రసాద్ పలు భవనాలను సోమవారం ప్రారంభించారు. ములగపూడిలో సచివాలయ భవనం, ఆర్‌బికెలను ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన అదనపు భవనాలను, అలాగే జల జీవన్ మిషన్ నిధులతో మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి జి.లక్ష్మణమూర్తి, ఎఎంసి ఛైర్‌పర్సన్ రమణమ్మ, డిసిహెచ్ఎస్ స్వప్న, ఎంపిడిఒ ఎం.గోవిందు, సర్పంచులు పాల్గొన్నారు.

డిసిగా శేఖర్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా గుంటూరు శేఖర్ సోమవారం బాధ్యతలు స్వీక రించారు. సిడిఎంఎలో అసిస్టెంట్ డైరెక్టర్ హోదాలో పని చేస్తున్న ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. 2020-2021 మధ్య పెద్దాపురం మున్సిపల్ కమిషనర్‌గా పని చేశారు. విధుల్లో చేరిన ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు, అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

రూ.10 వేలు వేతనం చెల్లించాలి

ప్రజాశక్తి - కాకినాడ

గత ఎన్నికల సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రూ.10 వేలు వేతనం ఇవ్వాలని మధ్యాహ్న భోజన పథక కార్మికులు డిమాండ్ చేశారు. స్థానిక డిఇఒ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్‌జెడికి అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, ఎపి మధ్యాహ్న భోజనం పథక కార్మికుల సంఘం కాకి7నాడ జిల్లా అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మధ్యాహ్న భోజన పథక కార్మికులకు రూ.10 వేలు వేతనం చేస్తానని హామీ ఇచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పదవీకాలం ఐదేళ్లు పూర్తికావస్తున్నా నేటికీ పట్టించుకోలేదన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో నిత్యవసర ధరలు 400 శాతం పెరిగాయని, విద్యార్థికి ఇచ్చే మెనూ చార్జీలు గాని, కార్మికులకు ఇచ్చే వేతనాలు గానీ జగన్ ప్రభుత్వం పెంచకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. బిల్లులు నెలల తరబడి పెండింగులు పెడుతున్నారని, దీంతో వేలాది రూపాయలు వంటకోసం చేసిన అప్పులు తీర్చలేక కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. 11 మండలాల్లో స్వచ్ఛంద సంస్థల్లో పనిచేసే ఆయమ్మలకు ప్రభుత్వం రూ.3 వేలు వేతనం ఇస్తుంటే, సంస్థలు మాత్రం రూ.1500 మాత్రమే ఆయమ్మలకు చెల్లిస్తూ దోచుకుంటున్నాయని అన్నారు. ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతీనెల 5వ తేదీనే వేతనాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో కరకు సుబ్బలక్ష్మి, పకృతి వరలక్ష్మి, మారిశెట్టి మంగ, కడియాల లక్ష్మి, దేవుడమ్మ, తదితరులు పాల్గొన్నారు

డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మిడ్డే మీల్స్ కార్మికులు

అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వ ర్యంలో 6 రోజులపాటు జరిగే అటల్ ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఎఫ్‌డిపి) సోమవారం ప్రారంభమైంది. మొదటి రోజు కార్యక్రమంలో హైదరబాద్‌కు చెం దిన ట్రిపుల్ ఐటికి చెందిన డాక్టర్ ఉప్పల అనిల్‌కుమార్ మనిషి మాట్లాడే మాటల్లో ఉండే ఎమోషన్స్‌ని కంప్యూటర్లు ఎలా అర్థం చేసుకుంటాయి అనే అంశంపై వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి మాట్లా డుతూ ఈ నెల 10వ తేదీ వరకూ జరిగే ఈ ఎఫ్‌డిపి కార్యక్రమాల్లో న్యూఢిల్లీకి చెందిన జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ నుంచి డాక్టర్ అనుపమ, హైదరబాద్‌కు చెందిన గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ కళాశాల నుంచి డాక్టర్ మీనాక్షి కొల్లాటి, జెఎన్‌టియు నరసారా వుపేట నుంచి డాక్టర్ సిహెచ్.శ్రీనివాసరావు, కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీ విజయవాడ నుంచి డాక్టర్ పివివి.కిషోర్, సీనియర్ సిస్టం డిజైన్ ఇంజనీర్ డాక్టర్ మణికంఠ రెడ్డి పాల్గొని తమ సందేశాలను ఇస్తారని తెలి పారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపల్స్ డాక్టర్ డోలా ఎస్ సంజయ్, డాక్టర్ ఎ.రమేష్, కళాశాల డీన్ డాక్టర్ జి సురేష్, డీన్ అడ్మిన్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగ అధిపతి డాక్టర్ ఎన్.రాధ, డాక్టర్ కె.విష్ణువర్ధన్‌రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి, కో-కోఆర్డినేటర్ ఎస్.జగదీశ్ పాల్గొన్నారు.

ఎఫ్‌డిపి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

ఇకపై 365 రోజులూ అన్నా క్యాంటీన్లు

ప్రజాశక్తి - జగ్గంపేట

రాబోయే ఎన్నికల తరువాత టిడిపి ప్రభుత్వ పాలనలో 365 రోజులు అన్నా క్యాంటీన్లు అందుబాటులో ఉంటాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌విఎస్.అప్పలరాజు తెలి పారు. టిడిపి లీగల్ సెల్ ఉపాధ్యక్షులు చాగంటి సత్యనారాయణమూర్తి తనయుడు సాయిఉదయ్ సోమవారం నాటి అన్నదానం కార్యక్రమానికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా అన్నదానాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం పేదల ఆకలిని తీర్చే కార్యక్రమం జరుగుతుందన్నారు. వివిధ పనులపై పట్టణ ప్రాంతాలకు వచ్చే వారితోపాటు, అవసరార్థులను రూ.5లకే భోజనాన్ని అందుబాటులో ఉంచాలని గత టిడిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నా క్యాంటీన్లను మూసివేసి పేదల కడుపును కొట్టిందన్నారు. రాబోయే ఎన్నికల అనంతరం ఏర్పడే టిడిపి ప్రభుత్వంలో తిరిగి అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, రేకా బులిరాజు, ఇప్పర్ల బాబీ, రాయి సాయి, పీలా మహేష్, బొండా రాజేష్ పాల్గొన్నారు.

స్థలాలు చూపించండి మహాప్రభో

ప్రజాశక్తి - సామర్లకోట

మాకిచ్చిన పట్టాలకు స్థలాలు చూపించండి మహాప్రభో అంటూ కలెక్టరేట్ వద్ద మహిళలు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని కాపవరం గ్రామానికి చెందిన సుమారు 100 మంది మహిళలు సోమవారం కాకినాడ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు నూతలపాటి విజయకుమారి, లక్ష్మి తదితరులు మాట్లాడుతూ అందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా కాపవరం గ్రామంలో తమకు నాలుగేళ్ల కితం 92 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. ఆ సమయంలో తమకు రైల్వే ట్రాకును ఆనుకుని గోదావరి కాలువ వద్ద నివాసానికి అనువుగా లేని స్థలాలు ఇచ్చేందుకు చూడగా, వేరే ప్రాంతంలో స్థలాలు ఇవ్వాలని హౌసింగ్ చైర్మన్ దవులూరి దొరబాబు, జడ్‌పిటిసి భర్త ఎలిశెట్టి నరేష్, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబులను కోరామని చెప్పారు. వేరే ప్రాంతంలో స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీ నేటికీ నెరవేర్చలేదని తెలిపారు. ఎన్నిసార్లు అధికారుల వద్దకు వెళ్లినా రికార్డుల్లో తమకు ఇళ్ళు నిర్మించినట్టు, రోడ్లు, డ్రెయిన్‌లు నిర్మించినట్టు ఉన్నాయని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా వైసిపికి మద్దతుగా ఉన్నవారమేనని, దవులూరి దొరబాబు ఏ సమావేశానికి రమ్మన్నా వెళ్లామని, అయినా తమకు న్యాయం చేయలేదన్నారు. ఒక్కో ఇంట్లో అయిదు నుంచి ఏడు కుటుంబాలు కాపురం ఉంటున్నామని చెప్పారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు.

మీడియాతో మాట్లాడుతున్న ఇళ్ల పట్టాల లబ్ధిదారురాలు

కార్టూ'నిజం'



మా పొట్టలు కొట్టొద్దు...

జిజిహెచ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న శానిటేషన్ కార్మికులు

ప్రజాశక్తి - కాకినాడ

తమ జీతంలో కటింగ్ అయిన పిఎఫ్ సొమ్ముకు అదనంగా చట్ట పరంగా కాంట్రాక్టర్లు చెల్లిం చాల్సిన సొమ్మును కూడా తమ జీతా ల్లోనే కోత పెట్టి తమ పొట్టలను కొట్టొద్దని శానిటేషన్ కార్మికులు విజ్ఞప్తి చేశారు. జిజిహెచ్ శాని టేషన్ కార్మి కులు చేపట్టిన ఆందోళన సోమ వారానికి 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిజిహెచ్ మాతాశిశు విభా గం నుంచి ప్రధాన ద్వారం వరకూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యూని యన్ నాయకులు జనార్ధన్, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 20 ఏళ్లుగా జిజిహెచ్ శానిటేషన్ విభాగంలో సేవలందిస్తున్నామని అన్నారు. యూనియన్ అధ్యక్షుడు సిహెచ్.విజయ్ కుమార్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఐక్యంగా పోరాటం సాగిద్దామన్నారు. సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, జె.లక్ష్మీప్రియ, ఆర్.రమేష్, జె.శేషు, ఎస్.వాసు, బి.మంగతాయారు, చంద్రకళ, పుష్ప, కుమారి, పాల్గొన్నారు.

కళా యాత్రతో శాస్త్రీయ దృక్పథం పెంపు

కళా ప్రదర్శన చేస్తున్న కళాకారులు

ప్రజాశక్తి - పిఠాపురం

ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపుదల చేయడం కోసమే జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కళా యాత్ర నిర్వహిస్తున్నామని జెవివి నాయకులు అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు జెవివి రాష్ట్ర స్థాయి సైన్స్ కళ యాత్ర చేరుకుంది. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా కళాకారులు పలు కళారూపాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాజాత కన్వీనర్ కన్నబాబు, మేనేజర్ మురళి మాట్లాడుతూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలకు శాస్త్రీయ దృక్పథానికి చేరువ చేయాలనే ఉద్దేశంతో కళాజాత కొనసాగుతుందన్నారు. ఈ కళాజాతాలో నృత్యరూపకాలు, నాటికలు, గీతాలాపన, మ్యాజిక్, సైన్స్ ప్రయోగాలతో అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా గౌరవ అధ్యక్షులు వి సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ వి.కేశవరావు, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బిజెపి, వైసిపిలకు వ్యతిరేకంగా ఓటు వేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఇపిఎఫ్, కనీస పెన్షన్ రూ.9 వేలకు పెంచనందున కేంద్రంలోని బిజెపికి, దానికి మిత్ర పక్షంగా ఉన్న వైసిపికి వ్యతిరేకంగా రాబోయే ఎన్నికల్లో పెన్షనర్లు ఓటు వేయాలని ఇపిఎఫ్, పెన్షన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు పిలుపునిచ్చారు. సోమవారం ఆలిండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఇపిఎఫ్ పెన్షన్ అసోసి యేషన్ పిలుపు మేరకు స్థానిక ఇపిఎఫ్ కార్యాలయం వద్ద పెన్షనర్స్ రిలే నిరహారదీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 186 రకాల పరిశ్రమల్లో ఉత్పత్తి, సేవా రంగాల్లో పబ్లిక్ కోపరేటివ్, ప్రయివేటు రంగానికి చెందిన 75 లక్షల మంది ఇపిఎఫ్ పెన్షనర్లు తమ హక్కుల కోసం దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్నారన్నారు. ఇందులో 35 లక్షల మందికి కనీస పెన్షన్ రూ.1000 కూడా రావడం లేదన్నారు. వీరందరికీ కనీస పెన్షన్ రూ.9 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ దీక్షలు ఈ నెల 9వ తేదీ వరకూ జరుగుతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇపిఎఫ్ పెన్షనర్ల డిమాండ్లు పరిష్కరించకపోతే రాబోయే పార్లమెంటులో ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి ఓట్లు వేయకుండా తిరస్కరిస్తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ కనీస పెన్షన్లు చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సత్యనారాయణరాజు, కె.రమణమూర్తి, కె.బాబురావు, బి.వీరభద్రరావు, వై రామదాసు, వి నూకరాజు, పి మోహన్, మురళి, ఎ.సత్యరాజు, యు.సూర్యనారాయణ, డి.శ్రీనివాసు, బి.జార్జి పాల్గొన్నారు.

రిలే దీక్షలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తిరాజు

మాస్టారు సంతాప సభలో నివాళులర్పిస్తున్న ఎంపిపి

జానకి రాముడు మాస్టారు సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బిఎస్ఐ) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పూర్వపు అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు కాశి జానకిరాముడు సేవలు ఆదర్శనీయమని ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, ప్రజాసంఘాల నాయకులు కెఎస్.శ్రీనివాస్, మోర్త రాజశేఖర్, టేకుమూడి ఈశ్వరరావు, సిహెచ్.రమణి అన్నారు. మాస్టారు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన జానకి రాముడు సంస్మరణ సభ సందర్భంగా ఆయన చిత్రపటానికి వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే కాకుండా బౌద్ధ ఉపాసకుడుగా సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల బిఎస్ఐ అధ్యక్షులు గుత్తాల శ్రీరాములు, మట్టా సిద్ధార్థ గౌతమ్, త్రిరత్న బౌద్ధ దమ్మ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పి. నరసింహమూర్తి, పుణ్యానమోదన నిర్వాహకులు బిక్కు సద్దా రఖీ తా, బిఎస్ఐ కల్చరల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గిడ్ల వీరప్రసాద్, ఇతర సంఘాల నాయకులు వడ్డి ఏడుకొండలు, ఉంగరాల వెంకటేశ్వరరావు, డి.వెంకటరమణ, పాల్గొన్నారు.

ప్రజ్ఞా వికాసం పరీక్షను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కాకినాడ, కరప

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న డిఇఒ నాగమణి, ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ నాయకులు

ఈ నెల 10, 11, 12 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా జరిగే 10వ తరగతి ప్రజ్ఞా వికాసం పరీక్ష జయప్రదం చేయాలని డిఇఒ నాగమణి పిలుపునిచ్చారు. జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో సోమవారం ఇందుకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షలకు సిద్ధమౌతున్న విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టేందుకు, పరీక్షల్లో విజయం సాధించేందుకు ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్ష విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.వరహాల్, ఎం.గంగాసూరిబాబు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ గత 25 సంవత్సాలుగా కృషి చేస్తున్నాయని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ఈ పరీక్ష ఉపయోగం పడుతుందన్నారు. ఈ పరీక్ష అన్ని సబ్జెక్టుల నుంచి 100 మార్కులకు సిసిఇ మోడల్‌లో పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్షలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఎ.వాసుదేవ్, నాయకులు డి.ఆదర్శ్ కార్తిక్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.మహేష్, యుటిఎఫ్ పత్రిక బాధ్యులు వి.శ్రీనువాస్ పాల్గొన్నారు.కరపలో ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ మండల కార్యదర్శులు సంజయ్, రమణల ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మేధస్సును పరీక్షించుకోవడానికి ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగబడుతుందన్నారు. మండల, జిల్లా స్థాయిలో బహుమతులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల్లో పాల్గొనేందుకు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్క విద్యార్థి ఈ పరీక్షల్లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు.

యానాం వార్తలు

చర్చల్లో పాల్గొన్న సిఐటియు దుర్గాప్రసాద్, కార్మికులు, రైస్ మిల్స్ యాజమాన్యం

రైస్ మిల్లు కార్మికుల చర్చలు సఫలం

ప్రజాశక్తి - యానాం

రైస్ మిల్ కార్మికుల నూతన వేతన ఒప్పందానికి సంబంధించి సోమవారం లేబర్ కార్యాలయంలో నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయి. మూడవసారి చర్చల్లో కార్మికుల తరపున సిఐటియు జిల్లా కార్యదర్శి గుత్తే దుర్గాప్రసాద్, రైస్ మిల్స్ తరపున కంచర్ల చిన్నబ్బాయి, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లకు ఒప్పుకున్నందుకు రైస్ మిల్లు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. లేబర్ ఇన్స్పెక్టర్ దయానిధి ఆధ్వర్యంలో చర్చలు సఫలమయ్యాయి అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పోలిస్తే టన్నుకి రూ.ఐదు పెంచారని మొత్తం బిల్ మీద 15 శాతం పెరిగిందన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో గతంలో కూడ కార్మికుల తరఫున పోరాడి విజయం సాధించామని, ఇప్పుడు రైస్ మిల్ కార్మికుల తరపున పోరాడి మరోసారి విజయం సాధించామన్నారు. కార్మికుల సమస్యలపై సిఐటియు పోరాడుతుందన్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్ కార్మికులు సిఐటియుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సలాది నాగబాబు, దాసరి రాజు, సట్టి రాంబాబు, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, యాళ్ల సత్తిబాబు, తిరుకోటి శ్రీను పాల్గొన్నారు.

7న విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - యానాం

ఎపి ట్రాన్స్‌కో, కాకినాడ శాఖ ఆధ్వర్యంలో అదనపు హైటెన్షన్ వైర్ల మరమ్మతుల కారణంగా ఈ నెల 7వ తేదీ బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు యానాం నియోజవర్గంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఇ లంక కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

పేదలకు బియ్యాన్ని అందిస్తున్న వీరాంజనేయులు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రంగవల్లి నగర్ కాలనీలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు విమర్శించారు. సోమవారం రంగవల్లి నగర్‌లో జీవిస్తున్న పేదల కష్టాలను చూసి చలించి 25 కేజీల బియ్యం చొప్పున 30 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలనీలో నిరుపేదలు సుమారు 400 కుటుంబాలు జీవిస్తున్నారని, మహిళలు బహిర్భూమికి వెళ్లాలంటే జాతీయ రహదారి రోడ్డు పక్కన సిగ్గు చంపుకుని వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఇంటింటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని, అంగన్‌వాడీ స్కూల్ మంజూరు చేయాలని, రోడ్లు డ్రయినేజీలు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్‌సిఎస్ డివిజన్ నాయకులు డి.సురేష్, డాన్ శీను, పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

డిఎం అండ్ హెచ్ఒకు వినతిపత్రం ఇస్తున్న ఆరోగ్య కార్యదర్శులు

సచివాలయ ఆరోగ్య కార్యకర్త సమస్యలను వెంటనే పరిష్కరించాలని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్షులు డి.వి.రత్న రాజు, కార్యదర్శి శ్రీనివాస్ కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో సచివాలయ ఆరోగ్య కార్యదర్శుల సమస్యలను వారు వివరించారు. ప్రధానంగా కంటి వెలుగుకు సమంబంధించి 40 దినాల సర్వీస్ వెనుకబాటు తనపు సర్వీసును కలుపుతూ ఆర్థిక లబ్ది చేకూర్చే చర్యలు చేపట్టాలన్నారు. యూనిఫామ్ అలవెన్సులు, పదోన్నతులు కల్పించాలని, వైద్యరోగ్యయేతర విధులు నుంచి మినహాయించాలన్నారు. ఫిక్స్ ట్రావెల్ అల్లావెన్స్‌లు, ఇమ్యూనైజేషన్‌కు సంబంధించి టిఎ, డిఎలను చెల్లించాలన్నారు. ఉమ్మడి జిల్లాలో మిగిలిన రెండవ ఎఎన్ఎంలను కూడా రెగ్యులర్ చేయాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిఎం అండ్ హెచ్ఒకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు నీరజ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ వరలక్ష్మి, రాష్ట్ర నాయకులు ప్రభారాణి పాల్గొన్నారు.

నులుపురుగు నివారణపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - కాకినాడ

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

జిల్లాలో నులుపురుగు నివారణపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ డాక్టర కృతికా శుక్లా పిలుపునిచ్చారు. ఈనెల 9న జరగనున్న జాతీయ నులు పురుగుల నివారణ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక, కరపత్రాన్ని జెసి ప్రవీణ్ ఆదిత్యతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్లు, అంగన్‌వాడీ సెంటర్లు, స్కూల్స్, కళాశాలలో గోడపత్రికలు ప్రదర్శించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజలందరూ వారి పిల్లలకు 1 సంవత్సరం నుంచి19 సంవత్సరాలు వయస్సుగల వారికి ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా రక్తహీనత నుంచి కాపాడు కోవచ్చునని, సమీప అంగన్‌వాడీ కేంద్రాలలో అన్నీ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్, నర్సింగ్, మొదటి సంవత్సరం చదువుతున్న డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు, పాఠశాలకు వెళ్లని పిల్లలకు కూడా నులిపురుగుల మాత్రలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్‌సిడి, ఆర్‌బిఎస్‌కె డాక్టర్ వి.అరుణ, డిఐఒ సిబ్బంది పాల్గొన్నారు.

పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను కాపాడుకోవాలి

ప్రజాశక్తి - గండేపల్లి

మాట్లాడుతున్న ఎస్ఇ మూర్తి

పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను కాపాడుకునేందుకు దృష్టి సారించాలని ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ టివిఎస్ఎస్.మూర్తి కోరారు. స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పలుచోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను రాత్రి సమయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి దానిలో ఉన్న వైర్లను ఎత్తుకుపోతున్నారని అన్నారు. ఆయా తోటలు, పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న రైతులు అటువంటి వారిని గుర్తించాలని సూచించారు. ఎవరైనా అనుమానుతులుగా భావిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులతోపాటు, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ రత్నాలరావు, విజిలెన్స్ సిఐ నాగమోహన్‌రెడ్డి, విజిలెన్స్ ఎస్ఐ రామకృష్ణ, ఎస్ఐ నౌడు రామకృష్ణ, ఎఇ సునీత పాల్గొన్నారు.

అత్యవసర మందులపై జిఎస్‌టి తొలగించాలి

ప్రజాశక్తి - కాకినాడ

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

రోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అత్యవసర మందులపై జిఎస్‌టిని తొలగించాలని ఎపి మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ డిమాండ్ చేసింది. స్థానిక ఇంద్రపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్రజెంటేటివ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కౌన్సిల్ సమావేశాల గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నగర అధ్యక్షులు స్వామి, రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ వెంకన్న మాట్లాడుతూ విజయవాడ మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో ఈ నెల 7 నుంచి 9 వరకూ జాతీయ కౌన్సిల్ జరగనుందని తెలిపారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దుచేసి, యధావిధిగా 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే మందులపై, వైద్య పరికారాలపై కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిని తొలగించాలని కోరారు. ఈ సమావేశాల్లో ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించడం జరుగుతుందని చెప్పారు. 9వ తేదీన ఆంధ్రప్రదేశ్ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర జనరల్ కాన్ఫరెన్స్‌కు ప్రతినిధులు విధిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బిహెచ్.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వర్మ, చరణ్, సతీష్, శ్రీనివాస్, నరేష్, హసన్, పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట మండల తహశీల్దార్‌గా ఎం.సూర్యారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన జగ్గయ్యపేట తహశీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా జగ్గంపేటకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను పటిష్ఠంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు నాయకులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పార్కును ప్రారంభించిన ఎంఎల్ఎ కురసాల

ప్రజాశక్తి - కరప

పూలే విగ్రహావిష్కరణలో ఎంఎల్ఎ కురసాల కన్నబాబు

మండల కేంద్రమైన కరప గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పాల్గొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే ఎంపిడిఒ కార్యాలయం వద్ద రూ. 75 లక్షలతో నిర్మించిన పార్కు, వాకింగ్ ట్రాక్‌ను ఎంఎల్ఎ ప్రారంభించారు. అలాగే మహాత్మా జ్యోతిరావు పూలే శెట్టిబలిజ కళ్యాణమండపాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి యాళ్ళ సుబ్బారావు, ఎంపిపి పెంకె శ్రీలక్ష్మీ, రూరల్ జడ్‌పిటిసి కిట్టు, కె.సీతారామాంజనేయులు, చింత ఈశ్వరరావు, వైస్ ఎంపిపి పి భీమేశ్వరరావు, సర్పంచ్ సాదా ఆశాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపిపి సునీత

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పటవల పంచాయతీ ఇబిసి కాలనీకి వెళ్లే మార్గంలో రూ.6.50 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపిపి రాయుడు సునీత సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఎంపిటిసి సభ్యుల ఎన్నికల సమయంలో ఇబిసి కాలనీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సిసి రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. పంచాయితీ పరిధిలో ఉన్న మిగిలిన సమస్యలను రాబోయే కాలంలో పూర్తి చేస్తానని అన్నారు. సిసి రోడ్డు నిర్మాణాన్ని నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ గంజా కాశీ విశ్వనాథ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో వైపిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, ఎఎంసి ఛైర్మన్ కొటికలపూడి చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి విజె.రమణమ్మ, కోటిపల్లి దొరబాబు, ఊబా కామేశ్వరరావు, సిద్ధన ఈశ్వరరావు, అప్పలరాజు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

పెద్దాపురం తహశీల్దార్గఆ శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల తహశీల్దార్‌గా ఎస్.శ్రీనివాసరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కృష్ణా జిల్లా విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా పెద్దాపురం తహశీల్దార్‌గా నియమితులయ్యారు.

పట్టణ ఎల్ఐసికి 11వ స్థానం

ప్రజాశక్తి - పిఠాపురం

ఎల్ఐసి పిఠాపురం శాఖ జాతీయ స్థాయిలో 11వ స్థానంలో నిలిచింది. సోమవారం బ్రాంచి కార్యాలయంలో నిర్వహించిన బడ్జెట్‌కి సవాల్ ఏజెంట్స్ సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కుమార్, రాజమండ్రి డివిజన్ కౌన్సిల్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల మాధవరావు, ఏజెంట్స్ అసోసియేషన్ సభ్యులు కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బ్రాంచ్‌కి ఇచ్చిన టార్గెట్ పూర్తి చేసే విధంగా బడ్జెట్‌కి సవాల్ ప్రతిజ్ఞను ఏజెంట్లతో చేయించారు. త్వరలో బ్రాంచ్ ఆల్ ఇండియాలో మొదటి స్థానం సాధించేందుకు ప్రతి ఒక్క ఏజెంటు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ అసోషియేషన్ అధ్యక్షులు కర్నిడి ఏడుకొండలు, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్ ప్రవళిక, ఏజెంట్స్ సభ్యులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

రక్తదానం చేస్తున్న యువకులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం సాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక తాళ్లూరు సత్రంలో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 150 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేసినట్లు రోటరీ క్లబ్ నిర్వాహకులు డాక్టర్ కామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి సునీల్, పాలకుర్తి సోమరాజు, చెక్కా రవి, అత్తిం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ బీమా పరిహారం అందజేత

చెక్కు అందిస్తున్న ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్

సామర్లకోట: ఎస్‌బిఐ ఖాతా దారుడు మృతితో వచ్చిన బీమా సొమ్మును ఎస్‌బిఐ రీజనల్ మేనేర్ టాపోదాన్ దేహురి మృతిడి భార్యకు సోమవారం అందచేశారు. స్థానిక ఎస్‌బిఐ బెల్లం మార్కెట్ సెంటర్ బ్రాంచ్లో ఖాతాదారుడు వజ్రపు సురేష్ మృతి చెందాడు. అయితే బ్యాంకు ఖాతా ఓపెన్ చేసిన సమయంలో బీమాగా రూ.500 చెల్లించాడు. ఈ నేపథ్యంలోనే సురేష్ మృతి చెందడంతో బీమాగా వచ్చిన రూ.10 లక్షల చెక్కును మృతిని భార్య నల్లమ్మకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ బ్యాంక్ ఖాతాదారుడు బీమా చేయిం చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కె.శ్రీనివాస్, సుధా, కిరణ్, పారిశ్రామికవేత్త కటకం రాంబాబు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

KANAKADURGA
FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూవెలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం.
- డోర్ నెం.6-7-21/8, ఫస్ట్‌ఫ్లోర్, సాయికాంప్లెక్స్, వివేక జూ॥ కాలేజ్ ఎదురు, బాలాజీరోడ్డు, తుని - 533401. ఫోన్ : 9121068612
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 24-02-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1736.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
AMALAPURAM AREA CELL NO-80088 12798

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

న్యాయవాదుల ఆందోళనకు మద్దతిస్తున్న సత్యప్రభ

ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వెంటనే రద్దు చేయాలని ప్రతిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సత్యప్రభ డిమాండ్ చేశారు. యాక్ట్ రద్దు కోరుతూ ప్రతిపాడు కోర్టు న్యాయవాదులు చేపట్టిన వంటావార్పు కార్యక్రమంలో సోమవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ ప్రభుత్వం పెత్తందారులకు, భూస్వాములకు చుట్టంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మీసాల రాజు, ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, ముదునూరి మురళీకృష్ణరాజు, మూది నారాయణస్వామి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టంశెట్టి పుల్లయ్య, కార్యదర్శి బొంగుళూరి మధుబాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదు

ప్రజాశక్తి - సామర్లకోట

రానున్న మహ శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సహించేది లేదని జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, భక్త నాయకులు వాడపర్తి వీర భద్రరావు హెచ్చరించారు. పంచారామ క్షేత్రమైన సామర్లకోట కుమార రామ భీమేశ్వర ఆలయంలో మార్చి 6 నుంచి 11వ తేదీ వరకూ జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం భక్తులు, గ్రామ నాయకులతో ఆలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడ భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించే కోనేరులో శుభ్రమైన నీరు నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వర రావు మాట్లాడుతూ కోనేరులో పూడిక తొలగించి కొత్తగా నీరు పెట్టేందుకు ఇప్పటికే చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. పనులు ఏ విధంగా చేస్తున్నారో వివరాలు తెలపాలన్నారు. కౌన్సిలర్ నేతల హరిబాబు, నాయకులు బిక్కిన సాయి, కౌన్సిలర్ సేపేని సురేష్, తదితరులు అధికారులకు పలు సూచనలు చేశారు.

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం-వాలుతిమ్మాపురం రహదారిలోని టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డి ఒను సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఆర్‌డిఒ జె.సీతా రామారావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సిరపరపు శ్రీనివాస్ మాట్లాడుతూ లబ్ధిదారుల నుంచి రూ.500, రూ.50 వేలు, రూ.లక్ష చొప్పున వసూలు చేసి టిడ్కో గృహాలను నిర్మించారని తెలిపారు. నిర్మాణాలు పూర్తియి ఐదేళ్లు కావస్తుందన్నారు. రూ.50 వేలు, రూ.లక్ష చెల్లించిన లబ్ధిదారులకు బ్యాంకుల రుణ సదుపాయం కల్పించారన్నారు. అయితే నేటికీ లబ్ధిదారులకు ఆ గృహాలను అందించకపోయినా బ్యాంకులకు మాత్రం ఆ రుణంపై వడ్డీలు చెల్లించడం తప్పడం లేదన్నారు. ఆయా గృహాల్లో నివా సాలు లేకపోవడంతో విద్యుత్ వైర్లు, వాటర్ ట్యాపులు, గుమ్మాలు, కిటికీలు శిధులమవుతున్నాయన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం నాయకులు ఎం నరసింహమూర్తి, డి.కృష్ణ, ఆర్ వీర్రాజు, యాసలపు రమేష్, అరుణ్, క్రాంతి పాల్గొన్నారు.

ధర్నాచౌక్‌పై అభ్యంతరాలు స్వీకరించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - కాకినాడ

అఖిలపక్షం సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

కాకినాడ ధర్నా చౌక్‌పై అభ్యంతరాలను అఖిలపక్షం నుంచి ఆర్‌డిఒ కిషోర్ స్వీకరించారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో అఖిలపక్షం బృందంతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యుల అభిప్రాయాలను, వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీలతోపాటు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ మూడు రోజుల వ్యవధిలో నగర మున్సిపల్ కమిషనర్, డిఎస్‌పి, ఇతర అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి అఖిలపక్షం ప్రతినిధులను ఆహ్వానిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు బేబీరాణి, దువ్వా శేష బాబ్జీ, అయితాబత్తుల రామేశ్వరరావు, తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు, మోర్త రాజశేఖర్, ఎస్.కొండబాబు, తోకల ప్రసాద్, రంభాల సతీష్, గుబ్బల ఆదినారాయణ, ఆకుల వెంకట రమణ, గదుల సాయిబాబా, ఏనుగుపల్లి తదితరులు పాల్గొన్నారు.

వేలంలో పెరిగిన ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం


వేలంను నిర్వహిస్తున్న అధికారులు

మరిడమ్మ ఆలయంలో సోమవారం వివిధ సేవలకు సంబంధించి నిర్వహించిన బహిరంగ వేలంలో గత ఏడాది కంటే అదనంగా ఆదాయం పెరిగిందని ఆలయ ఎసి సిహెచ్ రామమోహన్‌రావు తెలిపారు. 2024 ఏప్రియల్ ఒకటి నుంచి 2026 మార్చి 31 వరకూ (రెండేళ్ల కాలపరిమితి) సోమవారం వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా.గాజులు, చీరలు, రవికలు తీసుకునేందుకు రూ.22.40 లక్షలకు కాంట్రాక్టర్ రెడ్డి సూరన్న దక్కించుకున్నారు. అలాగే తలనీలాలు పోగు చేసుకునేందుకు రూ.39 వేలకు కాంట్రాక్టర్ పెనుమర్తి వరప్రసాద్ పాడుకున్నారని తెలిపారు. ఈ వేలంను దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి చల్లా ఉదయ్‌బాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ పాల్గొన్నారు.

MUNICIPAL CORPORATION
RAJAMAHENDRAVARAM
ENGINEERING SECTION
e-Procurement Tender Notice
NIT No: 518 to 523 and 525 to 548 and 550 to 566, 569, 399/MCR/General/2023-24 and 568/MCR/GGMP/2023-24
Dt. 01-02-2024
Online tenders are invited from the eligible contractors on e-procurement for 55 works for with an Estimated Contract Value of Rs. 3,89,51,379/-
1. Tenders can be down loaded. The tender schedules for the above works will be available from 01-02-2024 at 11.30 P.M on wards.
2. Last date of time of receipt of tenders details can be seen at 'e'-procurement website www.apeprocurement.gov.in & https://tender.apeprocurement.gov.in
Sd/- K.DINESH KUMAR, IAS
Commissioner
Municipal Corporation, Rajamahendravaram

ప్రకటన
మహారాజశ్రీ కొవ్వూరు
Principal Senior Civil Judge వారి కోర్టులో
EP No. : 64 / 2019
OS No. : 288 / 2011
DHR : ఉదయగిరి రవి కుమార్, తండ్రి : పద్మనాభం, వయస్సు : 45 సం.లు, పు॥, హిందూ, బిజినెస్, నివాసం : డి.నెం.3-11-10, నిడదవోలు టౌన్ & మండలం, ప.గో. జిల్లా. KVR. SCJC.
JDRS : 1. కోయి సుబ్బారావు, తండ్రి : రామారావు, వయస్సు : 58 సం.లు, పు॥, హిందూ, లారీ డ్రైవర్, నివాసం : డి.నెం. 2-7/1-14ఎ, 5వ వార్డు, చింతచెట్టు వీధి చివర, సంజీవయ్యనగర్, నిడదవోలు టౌన్, & మండలం, ప.గో.జిల్లా. KVR. SCJC.
2. కోయి పుష్పావతి @ సూర్య నాగ పుష్పావతి, భర్త : కోయి సుబ్బారావు, వయస్సు : 55 సం.లు, స్త్రీ, హిందూ, గృహిణి, నివాసం : డి.నెం. 2-7/1-14ఎ, 5వ వార్డు, చింతచెట్టు వీధి చివర, సంజీవయ్యనగర్, నిడదవోలు టౌన్, & మండలం, ప.గో.జిల్లా. KVR. SCJC.
వేలం ప్రకటన
వేలం తేది : 22-02-2024
పై నంబరు గ్రంథములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDRS తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.22-02-2024 వ తేదీన ఉదయం 10-30లు లగాయతు శ్రీకోర్టు వారిచే వేలం జరుపబడును. కావలసినవారు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును. వేలం షరతులు కోర్టువారి నజారత్ యందు గాని, DHR తరుపు Advocate గారి ఆఫీసులో గాని తెలుసుకొనవచ్చును.
షెడ్యూలు
ప॥గో॥జిల్లా (ప్రస్తుతం తూ॥గో॥జిల్లా), నిడదవోలు సబురి॥లో చేరిన నిడదవోలు మున్సిపల్ Limits నిడదవోలు పట్టణంలో RS No. 828/3రు లో 120 చ॥గ॥ల స్థలం. అందలి Door No. 2-7/1-14A (Old Door No.2-7-35) రు గల RCC Building నకు హద్దులు : తూర్పు : 42-6 అ॥ యినపకుర్తి వెంకట్రావు గారి Compound Wall మరియు యిల్లు, దక్షిణం : 25 అ॥ మున్సిపల్ రోడ్, పడమర : 42.6 అ॥ భావన శీతారామయ్య గారి యిల్లు, ఉత్తరం : 26.0 అ॥ కాటం సత్యవతి వగైరాల స్థలం.
యీ హద్దుల మధ్య 120 చ॥గ॥లు స్థలంన్నూ, యిందలి D.No. 2-7/1-14A (Old D.No.2-7-35)రు గల RCC Building అందలి Electrical Service Connection మరియు Other Fittings సహా.
E.C. దాఖలా లావాదేవీలు ఏమీయూ లేవు.
DHR Value : రూ.1,80,000/-
Amin Value : రూ.2,00,000/-
యాగంటి చలపతి రావు, B.Com., B.L., కొవ్వూరు
DHR తరపు అడ్వకేట్. సెల్ : 94404 80154